# తెలుగు భాషా దినోత్సవము - 29 ఆగష్టు

## (గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి)

ఆ.వె.
రాష్ట్ర మనిన ఆంధ్ర రాష్ట్రమ్ము మనదిరా
యాస లెన్ని యున్న భాష తెలుగు
నగర మేది యన్న శ్రీగిరి నెలవురా
శాంతి సౌఖ్య మలర సంత సించు

ఆ.వె.
కమ్మనైన తెలుగు గుమ్మ పాల తెలుగు
తేనె వంటి తెలుగు తేట తెనుగు
ఆటలందు తెలుగు పాటలందు తెలుగు
మాటలందు వెలుగు మాన్య తెలుగు

ఆ.వె.
ఖ్యాతిగాంచె తెలుగు జాతి భేదములు లేక
ప్రగతి విస్తరిల్లె జగతి నందు
అందలాన జేరె అన్య మిత్రుల వల్ల
పరువు నిలుపు కొనెను పరమ శీల

ఆ.వె.
తెలుగునాడు నందు తెలుగు దప్పకజేసి
అమలుపరచ వలయు నార్తి తోడ
చట్ట సభలయందు చర్యలన్ని తెలుగు
కాని యెడల తెలుగు కానరాదు

ఆ.వె.
ఆంగ్ల భాష వల్ల ఆంధ్రమ్ము కళదప్పు
మాతృ భాష లేక మాన్యతేల?
కలుగవలెను మనకు కనులార కనువిప్పు
జాప్యమైన బతుకు జాలి గలుగు

ఆ.వె.
తెలుగు వెలుగు రాదు తెల్గోత్సవములతో
తెలియ పరచ వలయు తెలివి గలిగి
మాటలెల్ల తెలుగు మూటలై విరియగా
వాడు కొలది భాష వాసి కెక్కు

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com